www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -291 మంగళవారం 27 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# తెలంగాణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం



- తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్
- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



హైదరాబాద్, **జనవరి 26 ,ప్రజావినికిడి**

భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని మిగతా 2లో...





# కన్నుల పండువగా కర్తవ్యపథ్

- ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాలు
- సైనిక వందనాన్ని స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- సైనిక పాటవాన్ని చాటిన పరేడ్
- ప్రత్యేక ఆకర్షణగా 'ఆపరేషన్ సిందూర్' ఆయుధ వ్యవస్థలు
- సాంప్రదాయ బగ్గీలో యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు
- ఆంటానియో కోస్టా, యురోపియన్ కమిషన్
- అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లు

న్యూఢిల్లీ : **జనవరి 26 ,ప్రజావినికిడి**

దేశ 77వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని సాయుధ బలగాల శక్తి సామర్థ్యాలను, సైనిక పాటవాన్ని చాటేలా ఉత్సాహభరితమైన వాతావరణంలో, కన్నుల పండువగా పరేడ్ (కవాతు)ను నిర్వహించారు. మిగతా 2లో...





## నేడు బ్యాంకుల సమ్మె... స్తంభించనున్న పలు సేవలు!

- వారానికి 5 రోజుల పని కోసం ప్రభుత్వ బ్యాంకుల సమ్మె
- మంగళవారం దేశవ్యాప్తంగా సేవలకు అంతరాయం
- వరుసగా మూడు రోజులు మూతపడనున్న బ్రాంచులు
- ప్రైవేట్ బ్యాంకుల కార్యకలాపాలు యథాతథం




న్యూఢిల్లీ **జనవరి 26 ,ప్రజావినికిడి**

దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలకు మంగళవారం అంతరాయం కలగనుంది. వారానికి ఐదు రోజుల పనిదినాలు డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (ఖఖీదీఖ) సమ్మెకు పిలుపునిచ్చింది. ఆదివారం సెలవు, సోమవారం గణతంత్ర దినోత్సవం కావడంతో ఇప్పటికే రెండు రోజులు బ్యాంకులు మూతపడ్డాయి. మిగతా 2లో...

# రాజ్యాంగం వర్సెస్ రాక్షస పాలన

వ్యతిరేకంగా వ్యవహరించడంలో కాంగ్రెస్, బీజేపీ పోటీ

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేటీఆర్

రాజ్యాంగ ఉల్లంఘనలపై హెచ్‌సీయూ విద్యార్థుల లఘు నాటిక

హైదరాబాద్ **జనవరి 26 ,ప్రజావినికిడి**

రాష్ట్రంలో ప్రస్తుతం రాజ్యాంగబద్ధమైన 'ప్రజా పాలన' సాగడం లేదనీ, కేవలం 'రాక్షస పాలన' సాగుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాజ్యాంగ ఉల్లంఘనలపై ప్రదర్శించిన లఘు నాటిక అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం కేటీఆర్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అవలంబిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు



# స్టూడెంట్ రేవంత్!

## పుస్తకాలు చేతబట్టి హార్వర్డ్ యూనివర్సిటీ క్లాసులకు..

- '21వ శతాబ్దంలో నాయకత్వం' అంశంపై కోర్సు
- 30వ తేదీ దాకా క్లాసులు.. తొలి రోజు హాజరైన సీఎం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 దాకా తరగతులు
- హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకోనున్న
- తొలి సీఎంగా రికార్డు.. 2న రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి





# భారత్‌తో మాది చారిత్రక బంధం

: రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్

భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి



# సంతోష్ రావుకు సిట్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం...
- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశాలు
- బీఆర్ఎస్‌లో కీలక నాయకుడిగా ఉన్న సంతోష్ రావు
- ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావులను విచారించిన సిట్

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. రేపు (జనవరి 27) మధ్యాహ్నం మూడు గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.





# విజయవాడ లోక్‌భవన్‌లో ఎట్‌హోం

అతిథులను ఆహ్వానించిన గవర్నర్

చంద్రబాబు, పవన్ కళ్యాణం దంపతులతో హాజరు

**అమరావతి, జనవరి 26 ,ప్రజావినికిడి**

రిపబ్లిక్ డే సందర్భంగా ఏపీ లోక్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అతిథులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, మిగతా 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రాజ్యాంగం వర్సెస్ రాక్షస పాలన

.(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ తుక్కుగూడలో విడుదల చేసిన 'న్యాయ పత్రం'లో పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా మాట్లాడారనీ, కానీ ఆ వేదికపైనే బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వారు ఆయన పక్కనే కూర్చున్నారని గుర్తు చేశారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో, కాంగ్రెస్ న్యాయ పత్రంలో న్యాయం అంతే ఉందని ఎద్దేవా చేశారు. దాన్ని 'అన్యాయ పత్రం'గా పిలవాలని సూచించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి రేవంత్‌రెడ్డి "బీఆర్ఎస్ జెండా గద్దెలను కూల్చేయండి"అని బహిరంగ సభల్లో పిలుపునివ్వడం శాంతిభద్రతలను, రాజ్యాంగ విలువలను సమాధి చేయడమేనని విమర్శించారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. కోదాడలో దళిత యువకుడు కర్రా రాజేష్‌ను పోలీస్ కస్టడీలో చిత్రహింసలు పెట్టి చంపారనీ, ఇది జరిగి 60 రోజులు గడిచినా సీఎం రేవంత్‌రెడ్డి కానీ, స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కానీ కనీసం స్పందించలేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులను ఉగ్రవాదుల మాదిరిగా అరెస్ట్ చేస్తున్నారనీ, ఇది రాజ్యాంగ విలువల హననం కాదా?అని ప్రశ్నించారు. రైతు, యువజన, ఎస్సీ,ఎస్టీ,బీసీ డిక్లరేషన్ల పేరుతో అన్ని వర్గాల ప్రజలనూ కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని నిలదీశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పోటీ పడి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.రేవంత్‌రెడ్డి పాలనలో 'ప్రజా పాలన' మృగ్యమై 'అనుముల రాజ్యాంగం' నడుస్తోందన్నారు. ఈ రాజ్యాంగ వ్యతిరేక శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ ఒకవైపు, రాజ్యాంగాన్ని పరిహసిస్తున్న కాంగ్రెస్ మరోవైపు దేశానికి పెనుముప్పుగా మారాయని విమర్శించారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటాన్ని కేటీఆర్ అభినందించారు. బాధ్యత గల విద్యార్థులుగా విశ్వవిద్యాలయానికి చెందిన 400 ఎకరాల భూమిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి కాపాడుకోవడానికి వారు చేస్తున్న కృషి దేశాన్నే కదిలించిందని అన్నారు. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం చెరబట్టే ప్రయత్నం సీఎం చేశారని విమర్శించారు. సుప్రీంకోర్టు గ్రీన్ బెంచ్ నియమించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఈ కుంభకోణం విలువ రూ.పది వేల కోట్లు ఉంటుందనీ, సీఎం ఫైనాన్షియల్ ఫ్రాడ్‌కు పాల్పడ్డారంటూ నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ భారీ అవినీతిపై రాహుల్‌గాంధీ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు.

## మేడారాన్ని సందర్శించిన మావోరీ తెగ ప్రతినిధులు
## గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన
## కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క



ములుగు, **జనవరి 26 ,ప్రజావినికిడి** ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన 'హాకా' నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ?న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క?సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.

# కన్నుల పండువగా కర్తవ్యపథ్

(మొదటి పేజీ తరువాయి)

'150సంవత్సరాల వందేమాతరం' థీమ్ ప్రధానంగా కర్తవ్య పథ్‌లో ఈ ప్రదర్శన జరిగింది. బ్రహ్మోస్, ఆకాశ్, రాకెట్ లాంచర్ సూర్యాస్త్ర, ప్రధాన యుద్ధ ట్యాంక్ అర్జున్ సహా ప్రధాన ఆయుధ వ్యవస్థలను, క్షిపణులు, యుద్ధ విమానాలు, కొత్తగా ప్రారంభించిన యూనిట్లు అన్నింటినీ ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. ప్రధానంగా దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధ వ్యవస్థలన్నీ ఈ పరేడ్‌లో కొలువుతీరాయి. 'ఆపరేషన్ సిందూర్'లో ఉపయోగించిన పలు దేశీయ ఆయుధ వ్యవస్థలతో వచ్చిన భారత సైనిక శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆపరేషన్ సిందూర్‌కు వాడిన ఎస్-400 క్షిపణి వ్యవస్థ అందరినీ ఆకట్టుకుంది. 'వివిధత్వంలో ఏకత్వం' అన్న ఇతివృత్తాన్ని ప్రదర్శించేలా సాగిన ఈ పరేడ్‌కు అగ్ర భాగాన దాదాపు వంద మంది కళాకారులు నాయకత్వం వహించారు. బ్రహ్మాండంగా సంగీత వాయిద్యాల ప్రదర్శనతో దేశ ఐక్యత, సుసంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యతలను ప్రదర్శిస్తూ కవాతు సాగింది. పరేడ్‌కు ప్రారంభ సూచకంగా భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లు ప్రేక్షకులపై పూల జల్లులు కురిపించాయి. మరోవైపు గగనతలంలో యుద్ధ విమానాలు పలు ఆకృతులతో చేసిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. భారత వైమానిక దళానికి చెందిన నాలుగు హెలికాప్టర్లు కర్తవ్యపథ్‌పై ఎగురుతూ జాతీయ పతాకంతో పాటూ త్రివిధ దళాల పతాకాలను



ప్రదర్శించాయి.ఐఏఎఫ్ కు చెందిన రాఫెల్ జెట్‌లు వజ్రాంగ్ ఫార్మేషన్‌లో విన్యాసాలు నిర్వహించాయి. భారత స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖుల చిత్రపటాలతో స్కూలు పిల్లలు పరేడ్‌లో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు ఆంటానియో కోస్టా, యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లు సాంప్రదాయ బగ్గీలో కర్తవ్య పథ్‌కు చేరుకున్న వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైనిక వందనాన్ని స్వీకరించారు. దాంతో పరేడ్ ప్రారంభమైంది. ప్రధాని మన్మోహన్ సింగ్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పలువురు కేంద్ర మంత్రులు, దేశ త్రివిధ దళాధిపతులు, విదేశీ దౌత్యవేత్తలు, సీనియర్ అధికారులు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శుభాకాంక్షలు**

వికసిత భారత్‌ను నిర్మించాలనే మన ఉమ్మడి కర్తవ్యంలో ఈ రోజు నూతన ఉత్సాహాన్ని, సంకల్పాన్ని నింపాలని ప్రధాని మోడీ దేశ ప్రజలకు పిలుపిచ్చారు. ఈ



సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియచేశారు. వికసిత్ భారత్‌లో మహిళల పాత్ర శ్లాఘనీయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా కొనియాడారు. దేశ ప్రజలకు శుభాకాంక్షలు అందచేశారు.

**విజయవంతమైన భారత్ ప్రపంచాన్ని మరింత సుస్థిరం చేస్తుంది : ఉర్సులా వాన్ డెర్ లేయన్**

విజయవంతమైన భారతదేశం ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా, సంపద్వంతంగా, భద్రంగా తయారుచేస్తుందని యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అన్నారు. దాన్నుండి మనందరం ప్రయోజనాలు పొందుతామన్నారు. భారత గణతంత్ర ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఉత్సవాల అనంతరం సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు.

# తెలంగాణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల



కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

## లోక్‌భవన్‌లో గవర్నర్ ఎట్ హోం
## హాజరైన మంత్రులు, ప్రముఖులు

రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. నేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీజే ఏకే సింగ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్‌ను జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. ఎట్ హోం సందర్భంగా రాజ్‌భవన్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# నేడు బ్యాంకుల సమ్మె...

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు సమ్మె కారణంగా వరుసగా మూడో రోజు కూడా బ్రాంచ్ సేవలు అందుబాటులో ఉండవు. ఈ నెల 23న చీఫ్ లేబర్ కమిషనర్‌తో జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకే మొగ్గు చూపుతున్నట్లు బ్యాంకు సంఘాలు ప్రకటించాయి. ఈ సమ్మె ప్రభావంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రాదీ×), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (రాచీదీ), బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రభుత్వ బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్కు క్లియరెన్స్ వంటి సేవలు స్తంభించనున్నాయి.
అయితే, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ రంగ బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయి. వాటి ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొనడం లేదు. యూపీఐ, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలకు పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చని అంచనా. కానీ, కొన్ని ప్రాంతాల్లో ఏటీఎంలలో నగదు కొరత ఏర్పడే అవకాశం ఉంది.ఇప్పటికే పలు ప్రభుత్వ బ్యాంకులు తమ కార్యకలాపాలపై సమ్మె ప్రభావం ఉండొచ్చని స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చాయి. ప్రతి నెలా మొదటి, మూడు, ఐదో శనివారాలు బ్యాంకులు పనిచేస్తున్నాయి. అన్ని శనివారాలను సెలవు దినాలుగా ప్రకటించాలన్నది ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్. దీనిపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో ఒప్పందం కుదిరినా, ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# భారత్‌తో మాది చారిత్రక బంధం

## : రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

న్యూఢిల్లీ **జనవరి 26 ,ప్రజావినికిడి**

భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

# విజయవాడ లోక్‌భవన్‌లో ఎట్‌హోం



(మొదటి పేజీ తరువాయి)

కొల్లు రవీంద్ర, సవిత, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్జీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు నేతలు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ లోక్ భవన్‌లో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి హాజరుకాగా.. పవన్ కల్యాణ్‌తో పాటు ఆయన సతీమణి అన్నా కొణెదల కూడా ఈ తేనీటి విందులో పాల్గొన్నారు. ఇక, ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, రాజకీయ నేతలు పాల్గొన్నారు. టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే. ఈశ్వరయ్య.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్.. శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సహా తదితరులు హాజరయ్యారు.అతిథులతో మమేకమై గవర్నర్ అబ్దుల్ నజీర్ అభివాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ ప్రాముఖ్యతపై నేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

# స్టూడెంట్ రేవంత్!

హైదరాబాద్, **జనవరి 26 ,ప్రజావినికిడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన కాలేజీ రోజులు గుర్తుకొచ్చి ఉంటాయి కావొచ్చు! కారణం.. ఆయన మళ్లీ కాలేజీ విద్యార్థిగా మారారు. అదీ అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం స్టూడెంట్‌గా! చక్కగా మెడలో ఐడీ కార్డు వేసుకొని.. పుస్తకాలు చేతబట్టి సోమవారం పొద్దుపొద్దున్నే భారీగా కురుస్తున్న మంచు మధ్య వణికించే చలిలో హార్వర్డ్ పరిధిలోని మసాచుసెట్స్‌లోని కెనడీ స్కూల్‌కు వెళ్లారు. అక్కడ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. అప్పట్లో ఫైన్ ఆర్ట్స్ విద్యార్థిగా మూడేళ్లపాటు హైదరాబాద్ జేఎన్‌టీయూలో తరగతులకు హాజరైన రేవంత్, ఇప్పుడు సీఎం హోదాలో రోజుల వ్యవధిలోనే హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేయనున్నారు. ఆ కొన్ని రోజుల్లోనే క్లాసులు విని.. హోంవర్కులు రాసి, అసైన్‌మెంట్‌లు పూర్తిచేసి.. వాటిని క్లాసులో సమర్పించి ప్రఖ్యాత వర్సిటీ నుంచి సర్టిఫికెట్ అందుకోనున్నారు. వర్సిటీ నిర్వహించే "లీడర్‌షిప్ 21- సెంచరీ" అనే కోర్సుకు సంబంధించి కెనడీ స్కూల్ ప్రాంగణంలో క్లాసులు సోమవారం మొదలయ్యాయి. ఈ క్లాసులు 30వ తేదీ వరకు జరుగుతాయి. ఈ కోర్సు కోసం ఐదు ఖండాల నుంచి 20 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. వీరందరితో కలిసి సోమవారం మొదలైన క్లాసులకు రేవంత్ హాజరయ్యారు. సీఎం పదవిలో కొనసాగుతూ హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఒక కోర్సు సర్టిఫికెట్ అందుకున్న సీఎంగా రేవంత్ రికార్డు సృష్టించనున్నారు. తొలిరోజు పరిచయ కార్యక్రమాల అనంతరం కోర్సులో భాగంగా "ఔాధికార విశ్లేషణ.. నాయకత్వం" అంశంపై తొలిసెషన్ ప్రారంభమైంది. ఉదయం ఏడింటికే మొదలైన తరగతులు సాయంత్రం ఆరింటిదాకా కొనసాగాయి. కేస్ అనాలసిస్ సహా వివిధ అంశాలపై తరగతులు, కన్సల్టేటివ్ గ్రూప్‌వర్క్ వంటి కార్యక్రమాల్లో ప్రతినిధులు పాల్గొన్నారు. కోర్సులో భాగంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలు, కాలాలు, తరాలనుంచి కేస్ స్టడీలను విశ్లేషించి, పరిష్కారాలు రూపొందించి తరగతిలో సమర్పిస్తారు. ఆ తర్వాతే కోర్సు ముగుస్తుంది. ఆపై.. యూనివర్శిటీ నుంచి సీఎం రేవంత్ సర్టిఫికెట్ పొందనున్నారు. అనంతరం ఆయన అమెరికా నుంచి తిరుగు ప్రయాణమవుతారు. ఫిబ్రవరి 2న ఆయన హైదరాబాద్ చేరుకుంటారు. కాగా క్లిష్టమైన పరిస్థితుల్లో ఎలాంటి నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాలి? అనిశ్చిత పరిస్థితులను, అనుకోని మార్పులను ఎలా ఎదుర్కోవాలి? సంబంధించిన అంశాలు కోర్సులో ఉంటాయి. ఇది రాజకీయ నాయకులు, ప్రభుత్వ సీనియర్ అధికారులు, కార్పొరేట్ కంపెనీల సీఈవోలు, డైరెక్టర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఉపయుక్తంగా ఉంటుంది.ం

# సంతోష్ రావుకు సిట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇటీవలే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారించారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు సిట్ దర్యాప్తు బృందం నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం · తెలుగు దినపత్రిక
మంగళవారం 27 జనవరి 2026

# షాద్ నగర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు..

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎగిరిన జెండా.. - పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి





**ప్రజావినికిడి(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో నీ ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలుమన దేశానికి,మన భరతమాతకు,స్వాతంత్రం సాధించిన మహనీయులకు జయ జయ ధ్వానాలతో గణతంత్ర దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగురవేసి వందనం చేశారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లో ఆర్డిఓ సరిత జెండా ఎగురవేయగా,డీసీపీ కార్యాలయంలో డీసీపీ, లక్ష్మీనారాయణ జెండా ఎగురవేశారు. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం, గ్రంథాలయం,వ్యవసాయ కార్యాలయం,తహసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం,పోలీస్ స్టేషన్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండా ఎగరవేశారు.అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో జెండా ఎగురవేయడంతో పాటు చిన్నారులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఆయా శాఖల అధికారులు,వివిధ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేవుని బండ తండ గ్రామపంచాయతీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు -జాతీయ జెండా ఎగరవేసిన దేవుని బండ తండ సర్పంచ్ మూడవత్ శ్రీను

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫారుక్ నగర్ మండలంలోని రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు దేశ పౌరులు కృషి చేయాలని దేవుని బండ తండ సర్పంచ్ మూడవత్ శ్రీను పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేవుని బండ తండ గ్రామపంచాయతీ లో సర్పంచ్ శ్రీను జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ 26 జనవరి 1950న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం,స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం,లౌకికత వంటి విలువలను దేశానికి అందించిందన్నారు. కానీ నేడు ఈ రాజ్యాంగ హక్కులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయన్నారు. కార్మిక,రైతు,దళిత, ఆదివాసీ, మహిళా వర్గాల హక్కులు కాలరాస్తూ,కార్పొరేట్ శక్తులకు



అనుకూలంగా విధానాలు అమలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పాలకులు,ప్రజా రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ వర్గాలకు అప్పగిస్తూ, పేద ప్రజల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్నారన్నారు నిరుద్యోగం,ధరల పెరుగుదల రైతు సంక్షోభం దేశాన్ని కుదిపేస్తున్నాయన్నారూ ఈ గణతంత్ర దినోత్సవసందర్భంగా, రాజ్యాంగ విలువలను రక్షించేందుకు, ప్రజాస్వామ్య హక్కుల కోసం,శ్రమజీవుల ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని మండల తండ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి గీతా, ధరంసోత్ చందన్ కుమార్ ,బాదావర్ శంకర్ గ్రామ యువకులు పవన్,ఈశ్వర్,వీరేష్, రమేష్,అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మీ భద్రతే మా బాధ్యత-షాద్ నగర్ జోన్ డీసీపీ శిరీష..

## డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తాం.. -77వ గణతంత్ర దినోత్సవాలలో పాల్గొన్న డీసీపీ శిరీష..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తామని షాద్ నగర్ జోన్ డిసిపి శిరీష అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీలోనీ ఏసిపి కార్యాలయంలో జరిగిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఎగురవేశారు.అనంతరం డిసిపి శిరీష మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం ఎప్పుడూ సవాలతో కూడుకున్నదని, శాంతిభద్రతల పర్యవేక్షణకు ఎటువంటి లోపం కలుగుతున్న ఎప్పుడు ముందుంటామని పేర్కొన్నారు.షాద్ నగర్ జోన్ డీసీపీగా తనని నియమించినందుకు చాలా ఆనందంగా ఉందని,సీనియర్ అధికారుల సూచనల మేరకు నడుచుకోవాల్సిన విధివిధానాలను సిబ్బందికి తెలియజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ,సీఐ విజయ్ కుమార్,డిఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఎస్ఐ దేవకి,ఎస్సైలు ప్రణయ్, శ్రీకాంత్,ఏసైలు సిబ్బంది పాల్గొన్నారు.

# చౌదర్ గూడ లో ఘనంగా 77 గణతంత్ర దినోత్సవం వేడుకలు

## హనుమాన్ యూత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన చౌదర్ గూడ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్

**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 26,**చౌదర్ గూడ హనుమాన్ యూత్ అసోసియేషన్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చౌదర్ గూడ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేస్తూ జెండా వందనం చేశారు.అనంతరం గ్రామస్తులకు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు.సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు.భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి



పునాది అని తెలిపారు.స్వతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్,జ్ఞానేశ్వర్, విజయ్ కుమార్, సాయికుమార్,ప్రవీణ్ కుమార్,భరత్,శరత్, వినయ్ కుమార్, బబ్లూ,హనుమాన్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రాజ్యాంగమే దేశాన్ని నడిపిస్తుంది..

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ఈరోజున దేశాన్ని నడిపిస్తుందని బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1947 ఆగస్టు15న మనకు స్వాతంత్రం వస్తే, 1950 జనవరి 26న ఒక రాజ్యాంగాన్ని రూపొందించుకొని హక్కులతో కూడిన పాలన కొనసాగిస్తున్నామని ఆయన వెల్లడించారు. భారత గణతంత్ర దినోత్సవం అంటే మనకు స్వేచ్ఛను, సుపరిపాలనను అందించిన ఒక గొప్ప రోజుఅని ఆయన కీర్తించారు.దేశంలో విభిన్నమైన కులాలు,భిన్నమైన మతాలు ఉన్నాయని వాటన్నింటినీ గౌరవిస్తూ ముందుకు సాగినప్పుడే మంచి ఫలాలు అందుతాయని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి

## నూతనమైన రాష్ట్ర కమిటీ సభ్యులను ఎన్నుక



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**రాష్ట్ర అధ్యక్షుడు మేడి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సభ్యుల ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను నియమించడం జరిగింది.స్టేట్ జాయింట్ సెక్రటరీగా జీ.నర్సింగ్ రావు ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నర్సింగ్ రావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ,ప్రజలు అందరూ శాంతియుతంగా ఉండాలని,ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ప్రజలకి ఉంటాయి అని అన్నారు. తెలంగాణ క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి నుండి నాకు ఇంత గొప్ప గుర్తింపు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమితి లో నూతనంగా ఎన్నికైన వారు స్టేట్ జనరల్ సెక్రెటరీగా సుధీర్ ఎస్ ఎలైజ, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఆనంద్,స్టేట్ ట్రెసురే గా కె.అరుణ్,స్టేట్ జైంట్ సెక్రటరీగా ఆర్.జె.మహేష్,స్టేట్ యూత్ ఇంచార్జి గా మేడి.సాయి కుమార్, స్టేట్ రెండవ వైస్ ప్రెసిడెంట్ రాజు,స్టేట్ రెండవ వైస్ ప్రెసిడెంట్ రాజు,స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీగా వివేక్,స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జి గా మోసేస్,రెండవ స్టేట్ ట్రెసురేర్ గా థామస్ నియమితులయ్యారు.

# జెండా ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి,26,**
గణతంత్ర దినోత్సవం సందర్బంగా చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి కాలనీ ఆదర్శ ఫౌండేషన్ అనాథ పిల్లల సమక్షంలో బిఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి జెండావిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్బంగా పిల్లలకు బిస్కెట్స్,చాకలెట్స్, జ్యూస్ లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అజయ్, కాలనీ సభ్యులు నరేందర్ రెడ్డి, ఫౌండేషన్ నిర్వాహకులు ఫాతిమా, ప్రదీప్,కాలనీ సభ్యులు స్వామి,కనకరాజు, శ్రీనివాస్,అంజి,లక్కీ, గణేష్, నాయకులు జలంధర్,పులి కిరణ్, నరేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రథసప్తమి వేడుకలు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 26,**నల్గొండ జిల్లా తిప్పర్తి లక్ష్మీ గణపతి దేవాలయ వార్షికోత్సవాలలో భాగంగా రథసప్తమి సందర్భంగా శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం మరియు శ్రీ లక్ష్మీ గణపతి హోమం పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ నారపరాజు దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు నారపరాజు కరుణ,అల్లాని శ్రీనివాస్ జయ దంపతులు,భాస్కర్ రజిత దంపతులు, హరినాథ్,తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాధవి లత దంపతులు, ఆలయ అర్చకులు, తిప్పర్తి భక్త కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### పంచాయతీ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన

## చౌదర్ గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం



**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 26,**చౌదర్ గూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం మాట్లాడుతూ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన సమయోజలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్, పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,చౌదర్ గూడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం..

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





**ప్రజావినికిడి,(షాబాద్):జనవరి 26,**
క్రీడాలు మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లో నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వాల్ బాల్, ఖోఖో,కబడ్డి క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,క్రీడాలు మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులు యువత కోసం క్రీడాపోటీలు నిర్వహించడం. అభినందనీయమని వారికి,క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. యువకులు క్రీడా పోటీలో రాణించాలని అన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**ప్రజావినికిడి,(సైదాబాద్):**
సైదాబాద్ లోని లీడ్ ఇండియా స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కోట్ల లడ్డూ పటేల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు.ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు.1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు.భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు అని ప్రసంగించారు.

## సమన్వయంగా వెలిగిన కళ, సాహిత్యం,నృత్యం, సంగీతం



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** సాశ్రీద్యుతి మ్యూజికల్ అకాడమీ మీ అండ్ ఇషాన్ ఫౌండేషన్, విజయ్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన సిని సంగీత విభావరిసమాజ దర్పణం" పుస్తకావిష్కరణ సభ జరిగింది.కళ, సాహిత్యం,నృత్యం, సంగీతం ఈ నాలుగు విభాగాలు ఒకే వేదికపై సమన్వయంగా సాగిన ఈ కార్యక్రమం ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది.75 పాటలతో సంగీత ప్రియులకు పండుగ సుమారు 75 అద్భుతమైన సినీ గీతాలతో సాగిన సంగీత విభావరి ప్రేక్షకులను ఉరుతలు ఊగించారు. పాత తరం మధుర గీతాల నుండి ఆధునిక భావోద్వేగ గీతాల వరకు ప్రతి పాటకు ప్రేక్షకుల నుండి ఘనమైన స్పందన లభించింది.కుమారి సింధుజ భరతనాట్యం కళాత్మక ఆవిష్కరణ, కుమారి సింధుజ ప్రదర్శించిన సుమారు 45 నిమిషాల భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను స్థిరంగా కట్టిపడేసింది.ఆమె భావప్రకటన, నృత్య నైపుణ్యం, తాళలయ సమన్వయం ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేశాయి.ప్రత్యక్ష ప్రేక్షకులతో పాటు లైవ్‌లో వీక్షించినవారిని కూడా ఆమె కళా ప్రదర్శన ఆకట్టుకుంది.సమాజ దర్పణం" పుస్తకావిష్కరణ విశ్లేషణాత్మక సాహిత్యానికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య ఆకర్షణగా నిలిచింది. విశ్లేషకులు, ప్రముఖ గాయకులు పేరు నాగేశ్వరరావు రచించిన 'సమాజ దర్పణం' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావంశీ ఆర్కే థియేటర్స్ అధినేత,ప్రముఖ కళారంగ వ్యక్తి వంశీ రామరాజు గారు హాజరయ్యారు.నంది అవార్డు గ్రహీత, ప్రముఖ రచయితఈనాడు అంతర్యామి కాలమిష్ట సింహపురి శ్రీరామమూర్తి, గానసభ అధ్యక్షులుశ్రీ కళా జనార్ధన్ మూర్తి, ప్రముఖ రచయిత, న్యూ ఇండియా కంపెనీ లిమిటెడ్ పూర్వపు ఛానల్ మేనేజర్శ్రీహరి శ్రీనివాస్,పూర్వ అసిస్టెంట్ జనరల్ మేనేజర్,సిండికేట్ బ్యాంక్ పేరి.కామేశ్వరరావు,రచయిత,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ డాక్టర్ కే.సి.హెచ్. ఏ.వి.ఎస్. మూర్తి,పూర్వ ఆంధ్రా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కర్ర శ్రీరామ్మూర్తి లు హాజరయ్యారు.

## అంబేద్కర్ వారసత్వాన్ని అణగదొక్కుతున్న బీజేపీ

# రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం

### ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
దేశ ప్రజలకు హక్కులు, సమానత్వం,స్వేచ్ఛ కల్పించిన రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ వారసత్వాన్ని బీజేపీ అణగదొక్కుతున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు ఆరోపించారు.77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్,లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయం వద్ద సోమవారం హేమ సుదర్శన్ జిల్లోజు జాతీయ జండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం భారత రాజ్యాంగాన్ని, త్రివర్ణ పతాకాన్ని తిరస్కరించిన ఘనత బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ అని గుర్తు చేసారు. ఆర్ఎస్ఎస్ ఎజెండా మనుస్మృతిని, అమలు చేయడానికి కేంద్రంలోని మోదీ పురాతన వివక్షతో కూడిన చట్టాలను ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని క్రమపద్ధతిలో ధ్వంసం చేసుకుంటూ వస్తుందని మండిపడ్డారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి, హక్కులను కాలరాస్తూ, ప్రజావ్యతరేక విధానాలకు పాల్పడితే ఊరుకునేది లేదని తాటతీస్తామని ఆమె హెచ్చరించారు. రాబోయేకాలంలో ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమాల ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని అలాగే సమానత్వం, స్వేచ్ఛ కాపాడుకుంటామని హేమ సుదర్శన్ జిల్లోజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు ఎండి.సోహైల్, కుత్బుద్దీన్,భాస్కర్, రాకేష్ రెడ్డి,యూనుస్, రమ్య గౌడ్,బాగ్ బేగం,మౌనిక,ఎల్లేష్, వివేక్,అబ్బాస్, ఎహసాన్,రామకృష్ణ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఘనంగా

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 26,**
శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని రుద్రకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవై ప్రణయ్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ నిర్వహించడం జరిగింది.మాజీ కౌన్సిలర్ పి సంజయ్ యాదవ్ హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు.
ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పుణ్యదినమైన జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా ప్రజలు దేశభక్తి భావాలతో ఈ మహత్తర దినాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు,రాజ్యాంగ నిర్మాతల కృషి ఫలితంగా భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి.ఈ గణతంత్ర దినోత్సవం మనకు సమానత్వం,స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను మరింత బలంగా గుర్తు చేస్తుంది. దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతతో, ఐక్యతతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్ర కాలనీ అధ్యక్షుడు కేవై ప్రణయ్,జనరల్ సెక్రెటరీ బి శ్రీకాంత్ యాదవ్,జి.ప్రసాద్, ట్రెజరర్ శివ సాయి యాదవ్,సెక్రెటరీ బాలు,ప్రసాద్ యాదవ్, సి.కృష్ణ ముదిరాజ్,ఎం. వెంకటేష్,జాన్, సుధీర్ బాబు, బ్రహ్మయ్య,ప్రేమ్ కుమార్,బి.శ్రీకాంత్, జాష్ పాల్,ఇజ్రాయిల్, ఎన్ శ్రీకాంత్, సన్నీ,సోహైల్,పవన్, ఎం.ప్రజ్మన్,విశాల్,అనిల్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి దేవస్థానంలో ఫోటోషూట్ నిలిపివేయాలి..

### దేవాలయం లో గుడి పైకి ఎక్కి పోటోలు దిగడం తో గ్రాస్తులు ఆదోళన. ..



**ప్రజావినికిడి, (శంషాబాద్ ):జనవరి 26,** అమ్మపల్లి ఆలయం వద్ద ఫోటో షూట్‌ను నిషిధించాలని డిమాండ్ చేస్తూ నర్కూడ గ్రామస్తులు ఆలయం ఎదుట సోమవారం ఆందోళనకు దిగారు. అమ్మపల్లి ఆలయం వద్ద ఫోటో షూట్‌ను నిషిధించాలని డిమాండ్ చేస్తూ నర్కూడ గ్రామస్తులు ఆలయం ఎదుట సోమవారం ఆందోళనకు దిగారు.రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామస్తులు ఆలయం ఎదుట సోమవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మపల్లి ఆలయానికి దాదాపు 400 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఆలాంటి ఆలయంలో (ఫ్రీ వెడ్డింగ్ షూట్) పేరుతో షూట్స్‌కు అనుమతి ఇవ్వడంతో ఆలయంలో అశ్లీలంగా షూటింగ్ చేస్తూ ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు. తాజాగా ఒక జంట హనుమంతుడి గుడి పైకి ఎక్కి ఫోటోలు దిగడం జరిగింది. ఆలయంలో పూర్తిగా షూటింగ్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఆలయ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఆలయ ఈవో రామశర్మ అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని సముదాయించారు. ఆలయం వద్ద షూటింగ్‌లను రద్దు చేయాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని, వారి ఆదేశాలను బట్టి నిర్ణయం తీసుకుంటామని ఈవో వివరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

**10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు**

**సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది**

**ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు**

**సామాజి పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ**

**రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి**

**అమరావతి గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్**







అమరావతి, **జనవరి 26 ,ప్రజావినికిడి**

స్వర్ణాంధ్ర– 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్ట్‌లు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు.

# ఎన్నికల పక్రియలో పెరిగిన మహిళల భాగస్వామ్యం

## ఎన్నికల హామీలు అమలుకు నిలదీస్తున్న మహిళలు -ఐద్వా సమావేశంలో ప్రొఫెసర్ శాంతాసిన్హా



హైదరాబాద్ **జనవరి 26 ,ప్రజావినికిడి** దేశవ్యాప్తంగా ఎన్నికల పక్రియలో మహిళల భాగస్వామ్యం పెరుగు తున్నదని, పోలింగ్ కేంద్రాల్లో వారి ఓటింగ్ శాతమే అధికంగా ఉంటోందని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, ఐద్వా రిసెప్షన్ కమిటీ చైర్పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హా తెలిపారు. ఎన్నికల హామీలు అమలు చేయకుంటే ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నది కూడా మహిళలేనని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా మహిళల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి ఇది నిదర్శనమన్నారు. ఐద్వా 14వ అఖిల భారత మహాసభలో ఆమె స్వాగతోపన్యాసం చేశారు. మహిళా చైతన్యం మరింత విస్తరించాల్సి ఉందని, పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, మంత్రాల రాములమ్మ, సుగుణమ్మ, చాకలి ఐలమ్మ వంటి మహిళల పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దళిత మహిళలు పురుషులతో కలిసి పోరాడారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు తమ ఇళ్లలోనే హింస, నిర్బంధాలను ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ ప్రతిఘటనే మహిళా వర్గపోరాట ఉద్యమాన్ని నిర్మించిందన్నారు. దేశవ్యాప్తంగా అనేకమంది మహిళలు మిల్లులు, పొలాలు, అసంఘటిత రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని, వారికి అండగా ఐద్వా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరులోని మహిళా మిల్లు కార్మికులు పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా దృఢంగా నిలిచారని, కోల్కత్తాలో జ్యూట్ కార్మికులు సామూహిక తొలగింపులను ప్రతిఘటించారని, ముంబైలోని ధన్రాజ్ కాటన్ మిల్లులోని మహిళా కార్మికులు లేఆఫ్ కు వ్యతిరేకంగా పోరాడాలని, లాఠీఛార్జి నుంచి కూడా ఎదుర్కొన్నారని వివరించారు. పోరాటాలన్నీ మహిళాశక్తికి స్ఫూర్తివంతమైవన్నారు. 2024 లోక్సభ ఎన్నికల్లో 19 రాష్టాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నారని. వారే నిర్ణయాత్మక శక్తిగా మారుతున్నారని శాంతా సిన్హా పేర్కొన్నారు. ఈ ప్రమాదాన్ని గమనించే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో మహిళల ఓట్లను తొలగించే చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం లింగభేదం లేకుండా చట్టం ముందు అందరూ సమానమేనని, కానీ ఉపాధిలో, సమాన పనికి సమాన వేతనంలో భేదాలున్నాయని తెలిపారు. మహిళలకు ప్రసూతి ఉపశమనం, రాజకీయ ప్రాతినిధ్యం, గౌరవం వంటివి అవిశ్రాంత పోరాట ఫలితంగా వచ్చాయని గుర్తు చేశారు. మహిళల పోరాటాల ఫలితంగానే వరకట్నం, గృహహింస, లైంగిక హింసకు వ్యతిరేకంగా చట్టాలు సాధించుకోగలిగామన్నారు. మహిళా సాధికారతలో ప్రధానంగా పనిచేసే హక్కు, విద్యా హక్కు, ఆరోగ్య హక్కు విషయంలో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని వివరించారు. కులం, లింగం, తరగతి వంటి విభజన ద్వారా అత్యంత అవమానకరమైన, ఆసురక్షిత పనులకు మహిళలను పరిమితం చేస్తున్నారని, దీన్ని వ్యతిరేకించాలని కోరారు. దేశవ్యాప్తంగా అశా వర్కర్లు, అంగన్వాడీలు చేస్తోన్న పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. అనేక రాష్టాల్లో 8వ తరగతి తర్వాత పెద్ద సంఖ్యలో బాలికలు చదువు మానేస్తున్నారని, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు లేకపోవడం, రక్షణలేదని ప్రయాణం వంటి కారణాలు శ్రామిక తరగతి కుటుంబాలకు విద్యను దూరం చేస్తున్నాయని, ఫలితంగా బాల్య వివాహాలు పెరుగుతున్నాయని వివరించారు. దళిత, ఆదివాసీ బాలికలు ఈ ముప్పును తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు ప్రభుత్వాలవేనని స్పష్టం చేశారు. దీనికోసం పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు, పని స్థలం నుంచి వీధి

వరకు సమిష్టి పోరాటాలకు 'ఐద్వా' మహాసభరూపకల్పన చేయాలని అభిలాషించారు. ఐద్వా అఖిల భారత మహాసభలో పలువురు సౌహార్ద సందేశాలు ఇచ్చారు. ఆలిండియా మహిళా సాంస్కృతిక సంఘటన్ అధ్యక్షులు శోభ మాట్లాడుతూ 21వ శతాబ్దంలో కూడా ఆడపిల్లను పుట్టనివ్వని దుస్థితిని చూస్తున్నామన్నారు. మహిళల పట్ల సమాజ దృక్పథం ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉందన్నారు.. భూస్వామ్య విలువలే అనుసరించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు కరువయ్యాయన్నారు. పెట్టుబడిదారీ విధానం వల్ల పేదరికం, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాత కాలపు ఆలోచనలను విడనాడి భూస్వామ్య, పెట్టుబడిదారీ భావజాలాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. సమాజంలోని సమానత్వ భావనకు పెను ముప్పు పొంచి ఉందని ఆలిండియా ప్రోగ్రెసివ్ ఉమెన్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగమణి అన్నారు. మహిళలు పోరాటాల ద్వారా సాధించుకున్న పురోగతిని, కష్టార్జితాన్ని నిర్వీర్యం చేసేలా చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. ఆశారాం బాపు, కుల్దీప్ సింగ్ వంటి లైంగిక దాడి నిందితులను విడుదల చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. రాజకీయాల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం అనేది అందని ద్రాక్షలాగే ఉందన్నారు. తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డికి సన్మానం ఐద్వా అఖిల భారత మహాసభ వేదికపై తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డిని నాయకులు సన్మానించారు. ఆమె మరింత రాణించాలని ఆకాంక్షించారు.

# నకిలీ హెచ్‌టి పత్తివిత్తనాలు

## పది టన్నుల విత్తనాలు స్వాధీనం

నారాయణపేట **జనవరి 26 ,ప్రజావినికిడి**

జిల్లాలో రైతులను మోసం చేస్తూ నకిలీ హెచ్.టీ పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై నారాయణపేట జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోమవారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆదివారం సాయంత్రం నారాయణపేట మండలం బండగొండ గ్రామం, కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామాలలో జిల్లా పోలీసు , టాస్క్ ఫోర్స్ ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ దాడుల్లో సుమారు రూ. కోటి విలువైన 10 టన్నుల నకిలీ హెచ్.టీ పత్తి విత్తనాలను స్వాధీనం చేస్తుకున్నట్లు వెల్లడించారు. కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామానికి చెందిన వి. బాలకృష్ణ నాయుడు, శశివర్ధన్ నాయుడు అనే తండ్రి, కొడుకుల ఇళ్ల నుంచి వీటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, మద్దూరు పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. బాలకృష్ణ నాయుడు గతంలో మద్దూరు, నర్వ, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. ఆ కేసులన్నీ ప్రస్తుతం కోర్టుల్లో విచారణలో ఉన్నాయని తెలిపారు. రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్యాకింగ్ లేని , అనుమానాస్పద విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. నకిలీ విత్తనాల వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు , వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు సుమారు మూడు మండలాల్లో పంటలు వేయడానికి సరిపడే పరిమాణంలో ఉన్నాయని వివరించారు. గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ షాపులలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని, లాట్ నెంబర్ ఉన్న విత్తనాలనే కొనాలని రైతులకు సూచించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అభినందించారు.

## చైనా మాంజాకు మరోకు బలి

**కూకట్‌పల్లి వద్ద మెడకు చుట్టుకుని బాలిక మృతి**

హైదరాబాద్ **జనవరి 26 ,ప్రజావినికిడి** కూకట్‌పల్లిలో నిషేధిత చైనా మాంజా ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. సంగారెడ్డి జిల్లా కాజీపల్లికి చెందిన తండ్రి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి బైక్‌పై కూకట్‌పల్లికి వస్తుండగా, వివేకానందనగర్ జాతీయ రహదారి వద్ద గాలిపటం చైనా మాంజా ఐదేళ్ల చిన్నారి నిష్విక ఆదిత్య మెడకు బలంగా చుట్టుకుంది. ఒక్కసారిగా చిన్నారి కేకలు వేయడంతో తండ్రి బైక్ ఆపి చూసేసరికి, మాంజా కోసుకుపోవడంతో మెడ భాగం నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కళ్ల ముందే కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తండ్రి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిషేధం ఉన్నప్పటికీ చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇలాంటి ప్రమాదకర దారాలను వాడటం వల్ల సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఖయ్యూం కు రివార్డు అందజేత

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**గణతంత్ర దినోత్సవ సందర్భంగా సరూర్నగర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఎంఎ ఖయ్యూం ను ఎస్ హెచ్ ఓ సైదిరెడ్డి శాలువాతో సత్కరించి రివార్డును అందజేశారు.

# జైపూరి కాలనీలో గణతంత్ర వేడుకలు



**ప్రజావినికిడి,(నాగోల్):**నాగోల్ డివిజన్ జైపూరి కాలనీలో షెడ్యూలు కులాల దుకాణ సముదాయం దగ్గర ఉన్న భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జాతీయ పతా జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా గణతంత్రపు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ ప్రెసిడెంట్ ఎల్బినగర్ సంపత్ వేముగంటి పోచంపల్లి రాజేందర్రెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి వెంకటరెడ్డి జొన్నాడ సంతోష్ శ్యామల యాదగిరి,పగిడిమర్రి శంకర్,మణికొండ రమణ ప్రదీప్ రాహుల్,భాస్కర్ రెడ్డి, వేణు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

## పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు

ములుగు, **జనవరి 26 ,ప్రజావినికిడి** తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు పేలి 10 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కర్రెగుట్టల్లో మావోయిస్టుల కదలిక, ఐఈడీలు అమర్చినట్లు భద్రతా సంస్థలకు విశ్వసనీయ సమాచారం అందడంతో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అనేక ఐఈడీలు ఒకదాని తర్వాత ఒకటి పేలాయి. దీంతో జవాన్లు గాయపడ్డారు. వారిని ఆర్మీ హెలికాప్టర్‌లో రాయ్‌పుర్‌కు తరలించారు. వీరిలో 9 మంది డీఆర్‌జీ, మరొకరు కోబ్రా బెటాలియన్‌కు చెందినవారు. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కర్రెగుట్టల్లో హైఅలర్ట్ ప్రకటించి కూంబింగ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. గతేడాది ఇదే ప్రాంతంలో 21 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించిన విషయం తెలిసిందే.

-----

# తలకిందులుగా జెండా ఆవిష్కరణ



మెదక్, **జనవరి 26 ,ప్రజావినికిడి** మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని ఆర్టీవో కార్యాలయంలో జాతీయ జెండా అవమానానికి గురైన ఘటన కలకలం రేపింది. స్వాతంత్య దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆర్డీవో మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను తలక్రిందులుగా ఆవిష్కరించడం వివాదానికి దారితీసింది. జెండా ఆవిష్కరణ అనంతరం అక్కడ ఉన్న స్థానికులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సూచించారు. దీంతో అప్రమత్తమైన ఆర్డీవో వెంటనే జెండాను సరిచేసి రెండోసారి సక్రమంగా ఎగరవేశారు. అయితే అప్పటికే ఈ ఘటనపై విమర్శలు మొదలయ్యాయి. జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమంలో ఈ తరహా నిర్లక్ష్యం ఎలా జరిగిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలాంటి తప్పిదం జరగడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

------------

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# విచారణలో కాలయాపనలు దేనికోసం ?

**జనవరి 26 ,ప్రజావినికిడి**

ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు , పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఎపిలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్టం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ది పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషులను శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు



పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి. ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓవర్ బర్డెన్ పనులకు 'సైట్ విజిట్' నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు భట్టి తదితరలుఉ రంగంలోకి దిగారని అంటున్నారు. సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉంటాయని అర్థం చేసుకోవాలి. ఇలా స్వరాష్ట్రంలో సిరులు కురిపించిన సింగరేణి.. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్ణయాలతో తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇటీవల చేర్చిన నిబంధనలు, పరిణామాలను నిశితంగా గమనిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. సంస్థలో ఇప్పటివరకు ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గుపై కప్పబడి ఉండే ఓబీ పనులు మాత్రమే ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇక నుంచి ఓబీతో పాటు బొగ్గు వెలికితీత పనులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లనున్నాయి. సింగరేణికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో కొత్తగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎండీవో పేరిట టెండర్లను పిలువడంతో ఇక నుంచి ఈ బ్లాక్‌లో అన్ని పనులు ప్రైవేట్ వ్యక్తులే చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందువల్ల విచారణలో పారదర్శకత ఉండాలి. ట్యాపింగ్ కావచ్చు. సింగరేణి కావచ్చు నిజాలు చెప్పనప్పుడే ప్రజల్లో నిలబడతారు. లేకుంటే కనుమురుగ అవుతారు. పాలకులు విచారణల పేరుతో కాలయాపన చేయకుండా నిజాలు నిగ్గుతేల్చాల్సి ఉంది.

# భక్తులు మెచ్చిన ఇప్పపువ్వు లడ్డు

**మేడారం జాతరలో భక్తులకు అందుబాటు**

**మార్కెట్ లో మంచి డిమాండ్**

**లడ్డు విక్రయ స్టాల్స్ ప్రారంభం**

**గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా**

ములుగు, **జనవరి 26 ,ప్రజావినికిడి**

ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళా గా పేరు ప్రఖ్యాతలు కీర్తి ప్రతిష్ట పొందిన మేడారం మహా జాతరలో మొట్టమొదటిసారిగా ప్రత్యేకంగా గిరిజన మహిళ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో తయారుచేసిన అత్యంత పోషకాలు కలిగిన ఇప్పపువ్వు లడ్డు మేడారం వచ్చే భక్తులకు అందుబాటులో ఉంది. ఇప్పపువ్వు లడ్డు తినడం ద్వారా అధిక ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు చెప్తున్నారు. జీర్ణ క్రియ మెరుగుపడడం రోగ నిరోధక శక్తిని పెంచడం గుండె కొలెస్ట్రాల్ తగ్గించడం అధిక శక్తిని పొందడం బరువు నియంత్రణ తో పాటు దయాబెటిస్ తగ్గించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్తున్నారు పూర్వకాలంలో ఆదివాసి గిరిజనులు ఇప్పపువ్వును అనేక వ్యాధులకు ముందుగా ఉపయోగించేవారు అని ఇప్పటికీ గుత్తి కోయ గూడాలలో వారి పిల్లలకు ఇప్పపువ్వు కుడుములు లడ్డూలు తినిపియడం ద్వారా పిల్లలు పౌష్టికంగా బలంగా ఉంటారని గిరిజనులు చెప్తున్నారు. గర్భిణీ స్త్రీలు ఇప్పపు లడ్డు తినడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కూడా చెప్తున్నారు. ఇందులో ఉండే ఫైబర్ విటమిన్లు ఖనిజాలు పోషకాలు గర్భిణీ స్త్రీలకు ఎంతగానో మేలు



చేస్తుందని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా జన్మిస్తారని చెప్తున్నారు. గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది దానిలో భాగంగానే ఇప్పపువ్వు లడ్డు తయారీ ద్వారా గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. తెలంగాణ సమగ్ర జీవనోపాధి కార్యక్రమం ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా 12 మంది గిరిజన మహిళలతో ప్రత్యేకంగా సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటుచేసి వీరికి రాష్ట్ర గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి గ్రామంలో ఉట్నూర్ ఐటిడిఏ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఇప్పపువ్వు లడ్డు తయారీ మరియు క్రయ విక్రయాల గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శిక్షణ అందించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామం లో ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ ను ప్రారంభించడం జరిగింది. ఈసం మంగవేణి, ఇర్ప మంజుల , ఇర్ప మౌనిక,ఈసం సాంబలక్ష్మి, ఈసం వరలక్ష్మి వీరి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటు చేసి ఎంఎస్ఎమ్ఈ లో రిజిస్ట్రేషన్ చేసి ప్రత్యేకంగా ఫుడ్ లైసెన్స్ కూడా తీసుకోవడం జరిగింది. కన్నేపల్లి గ్రామం నుంచి చెరుప నాగమణి, గొండి అనురాధ, గొండి మాణిక్యం, గొండి స్వరూప వీరి ఆధ్వర్యంలో సార్ వాళ్ళ అమ్మ ఫుడ్ ప్రొడక్ట్స్ కూడా ఫుడ్ లైసెన్స్ పొందడం జరిగింది. మేడారం మహా జాతర వేదికగా జనవరి 13వ తేదీన ఇప్పపువ్వు లడ్డు స్టాల్స్ లను మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారుగా 3 లక్షల రూపాయల వ్యాపారం జరిగిందని నిర్వాహకులు చెప్తున్నారు.ప్రారంభించిన నాటి నుంచి భక్తుల నుంచి ఇప్ప పువ్వు లడ్డుకు మంచి ఆదరణ లభించడంతోపాటు మార్కెట్లో మంచి డిమాండ్ కూడా నెలకొంది. ఈనెల 18వ తేదీన జరిగిన మంత్రుల క్యాబినెట్ సమావేశంలో ఇప్పపువ్వు లడ్డులను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో పాటు అధికారులకు పంపిణీ చేశారు. మేడారం వచ్చే భక్తులకు జాతర పరిసరాలలో పది స్టాల్స్ ఏర్పాటు చేశామని ఒక బాక్స్ లో 250 గ్రాములతో 150 రూపాయలకు అందుబాటులో ఉంటుందని , మాకు సహకరిస్తున్న స్థానిక మంత్రి అనసూయ సీతక్కకి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గారికి, డి ఆర్ డి ఏ అధికారులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు. ఇప్పపువ్వు లడ్డు ద్వారా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయని లడ్డు రుచి కూడా అమోఘంగా ఉందని గర్భిణీ స్త్రీలు ఎంతగానో ఉపయోగిస్తున్నారని కొనుగోలుదారులు చెప్తున్నారు.

# పదివేల కిలోల పేలుడు పదార్థాల స్వాధీనం

**రాజస్థాన్‌లో దాడులు చేసి పట్టుకున్న అధికారులు**

జయపుర, **జనవరి 26 ,ప్రజావినికిడి** రిపబ్లిక్ డే వేళ ఇంటెలిజెన్స్ అధికారులు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను ఛేదించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు రాజస్థాన్‌లో 10వేల కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. నాగౌర్ జిల్లాలోని ఓ ఫామ్‌హౌస్‌లో స్మగ్లింగ్ నెట్‌వర్క్ పని చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఫామ్‌హౌస్‌పై దాడి చేయగా.. 187 బస్తాల అమ్మోనియం నైట్రేట్‌తో పాటు డిటోనేటర్లు, డిటోనేటర్ వైర్లు, ఇతర పేలుడు పదార్థాలు లభ్యమైనట్లు తెలిపారు. వీటిని అక్రమ మైనింగ్‌లో వాడుతున్నట్లు అనుమానం వ్యక్తంచేశారు. సులేమాన్‌ఖాన్ అనే వ్యక్తి అరెస్ట్ చేసి, విచారణ చేపట్టామన్నారు. ప్పటివరకు ఈ పేలుడు పదార్థాలను ఎవరెవరికి సరఫరా చేశారు?, ఇందులో ఇతర రాష్ట్రాల ముఠాలకు కూడా సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు నిందితుడు ఈ పేలుడు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వీటి విలువ రూ.కోట్లలో ఉంటుందన్నారు. నిందితుడిపై గతంలోనూ పేలుడు పదార్థాల సరఫరాకు సంబంధించి పలు కేసులు నమోదయ్యాయన్నారు.

# భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

**బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్**

ఢాకాజ **జనవరి 26 ,ప్రజావినికిడి** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్-బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉప సంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది.

# 'అమరావతి'పై ఏం జరగనుంది? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఒకటే చర్చ

**జనవరి 26 ,ప్రజావినికిడి**

రాజధాని అమరావతి విషయంలో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయా? అమరావతి శాశ్వతం అంటూ సీఎం చంద్రబాబు ప్రకటన దేనికి సంకేతం.. ఒకపక్క బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం అమరావతి బిల్లు ప్రవేశపెడుతుందన్న ప్రచారం ఉండగానే ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి విషయంలో చేస్తున్న ప్రకటనలు హీట్ పుట్టిస్తున్నాయి. ఒకవైపు వైసీపీ రాజధాని అమరావతి విషయంలో చేస్తున్న విమర్శలు నేపథ్యంలో సీఎం ఘాటుగా స్పందిస్తున్నారని అనుకున్నా, ఆయనతో కేంద్ర మంత్రులు వరుసగా భేటీ అవుతుండటం ఉత్కంఠకు కారణమవుతోంది.ఇప్పటివరకు ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత లేదు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ 2015లో ప్రకటన చేసింది. అయితే అప్పట్లో రాష్ట్ర విభజన చట్టం ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండటం వల్ల అమరావతిని కేంద్రం గుర్తించలేకపోయిందని అంటున్నారు. రాష్ట్ర విభజన సమయంలో చేసిన చట్టంలో హైదరాబాద్ పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుంది. ఈ గడువు గత ఏడాది జూన్ 2వ తేదీ వరకు ఉంది. ఈ కారణంగానే గత ప్రభుత్వం అమరావతి స్థానంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేసిందని అంటున్నారు. అయితే ఈ ప్రతిపాదనను గత ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు. అమరావతిని ఏకైక రాజధానిగా ఆమోదించారని ప్రభుత్వ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి.ఇంతవరకు ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా, కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది అవుతున్నా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశపెడతారని అనుకున్నా, అనివార్య కారణాల వల్ల వాయిదా వేశారు. అయితే ఇప్పుడు ఈ పరిస్థితి మారిందని, ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్న బడ్జెట్ సమావేశాల్లో అమరావతి బిల్లు ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఒత్తిడి చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అమరావతి బిల్లు తుది దశకు వచ్చేసిందని కేంద్రం సంకేతాలిస్తోందని అంటున్నారు.
అయితే ఇదే సమయంలో కేంద్ర మంత్రి అర్జున్



రామ్ మేఘ్వాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. గన్నవరం విమానాశ్రయంలో వీఐపీ లాంజ్ లో సీఎం చంద్రబాబును కలిసిన కేంద్రమంత్రి కీలక చర్చలు జరిపారని అంటున్నారు. ఈ ఇద్దరి మధ్య రాజధాని అంశంపై చర్చ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఏమైందో కానీ, కేంద్ర మంత్రితో మాట్లాడిన తర్వాత సీఎం చంద్రబాబు రాజధాని అమరావతిపై తన గళం గట్టిగా వినిపించారని అంటున్నారు. రాజధానిని కదపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు రైతుల త్యాగాలతో ఏర్పడిన రాజధానిని పటిష్ఠం చేస్తామని ప్రకటించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా రాజధాని పనులు శరవేగంగా పూర్తిచేస్తామని, అమరావతే ఏపీ శాశ్వత రాజధానిగా చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు.
అయితే చంద్రబాబు ఆధ్వర్యంలో అమరావతి పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రధాని మోదీ గత ఏడాది మేలో రాజధానిలో పర్యటించి అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించారు. అంతేకాకుండా రాజధాని నిర్మాణం కోసం కేంద్రం ఇతోదికంగా నిధులు ఇస్తోందని ప్రభుత్వం చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజధాని విషయంలో సీఎం గట్టిగా మాట్లాడటంపై తీవ్ర చర్చ జరుగుతోంది. గత పార్లమెంటు సమావేశాలు సందర్భంగా అమరావతి బిల్లు ప్రవేశపెట్టాల్సివుండగా, న్యాయశాఖ పరిశీలనలో ఆలస్యం కావడం వల్ల పార్లమెంటులో చర్చకు రాలేదని అంటున్నారు. ఇప్పుడు న్యాయశాఖ నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు బిల్లు వెళ్లిందని అంటున్నారు. అక్కడ ఎటువంటి జాప్యం లేకుండా బిల్లును త్వరగా క్లియర్ చేసి కేంద్ర కేబినెట్ లో ఉంచాలని ఒత్తిడి చేసేందుకే సీఎం చంద్రబాబు అలా మాట్లాడి ఉంటారని అంటున్నారు.

# 355 రోజుల పాటు దాచుకున్న కసినంతా కక్కేశాడు




దాదాపు 355 రోజుల తర్వాత టీమిండియా జెర్సీ ధరించిన బిష్ణోయ్, తనపై ఉన్న అంచనాలను ఏమాత్రం వమ్ము చేయలేదు. 4 ఓవర్ల కోటాలో కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కివీస్ జట్టులో డేంజర్ బ్యాటర్లుగా పేరున్న గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్‌మన్‌లను అవుట్ చేసి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. అతని కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ చూస్తుంటే, అతను ఎక్కడా ఫామ్ కోల్పోయినట్లు కనిపించలేదు.మ్యాచ్ అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, రవి బిష్ణోయ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. "రవి బిష్ణోయ్?కు తన బలాలు ఏంటో బాగా తెలుసు. ఏ సమయంలో ఏ బంతి వేయాలి, బ్యాటర్ మైండ్ సెట్ ఎలా ఉంటుందో అతను ముందే పసిగడతాడు. జట్టు ఒత్తిడిలో ఉన్నప్పుడు తన అద్భుత ప్రదర్శనతో ఆ ఒత్తిడిని దూరం చేస్తాడు. అటువంటి ఆటగాడు మా జట్టులో ఉండటం మాకు దక్కిన గౌరవం" అని సూర్య పేర్కొన్నాడు. బిష్ణోయ్ వికెట్ల మధ్య స్పీడు, గూగ్లీలు వేయడంలో ఉన్న నైపుణ్యం టీమిండియా బౌలింగ్‌కు కొత్త శక్తిని ఇచ్చాయి.అయితే జట్టుకు దూరంగా ఉన్న ఆ 355 రోజులు బిష్ణోయ్ ఏం చేశాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీనిపై రవి మాట్లాడుతూ.. "జట్టుకు దూరమైనా క్రికెట్‌కు మాత్రం దూరం కాలేదు. నా సొంత ఊరు జోధ్‌పూర్‌లో నా కోచ్‌తో కలిసి ప్రతిరోజూ నెట్స్?లో తీవ్రంగా శ్రమించాను. నా బౌలింగ్‌లో ఉన్న లోపాలను సరిదిద్దుకున్నాను. విజయ్ హజారే ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ, రంజీ ట్రోఫీలో మ్యాచ్?లు ఆడటం వల్ల నాకు మ్యాచ్ ప్రాక్టీస్ లభించింది. దేశవాళీ క్రికెట్?లో రాణించడం వల్లే ఇవాళ అంతర్జాతీయ స్థాయిలో ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేయగలిగాను" అని తన కష్టాన్ని వివరించాడు.రవి బిష్ణోయ్ రీఎంట్రీ టీమిండియాకు రాబోయే టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఒక గొప్ప సంకేతం. కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్ వంటి క్వాలిటీ స్పిన్నర్లు అందుబాటులో ఉండటం భారత్‌కు పెద్ద బలం. గౌహతి విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్, రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే దూకుడును ప్రదర్శించాలని భావిస్తోంది. బిష్ణోయ్ లాంటి ఆటగాళ్లు తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటే భారత్ బౌలింగ్ విభాగం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరంగా మారుతుందనడంలో సందేహం లేదు.

# దీంట్లో ఐరన్ పెట్టవా బ్రో



గౌహతిలోని బర్సాపరా స్టేడియం సాక్షిగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఒక వింత ఘటన చోటుచేసుకుంది. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాట్‌తో చేసిన విధ్వంసానికి కివీస్ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. అతను కొడుతున్న బాదుడు చూసి, అసలు ఆ బ్యాట్ కర్రతో చేసిందా లేక ఐరన్‌తో చేసిందా అన్న అనుమానం ప్రత్యర్థి ఆటగాళ్లకు కలిగింది. అందుకే మ్యాచ్ ముగిసిన తర్వాత కివీస్ ఆటగాళ్లు స్వయంగా అభిషేక్ బ్యాట్‌ను చెక్ చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ మరోసారి తన విశ్వరూపం చూపించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో అభిషేక్ చేసిన బ్యాటింగ్ విన్యాసాలు చూస్తుంటే.. స్టేడియంలో ఏదో సునామీ వచ్చిందా అన్నట్లు అనిపించింది. కేవలం 20 బంతుల్లోనే 68 పరుగులు బాదిన అతను, 340 స్ట్రైక్ రేట్‌తో కివీస్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. ఇందులో 7 ఫోర్లు, 5 భారీ సిక్సర్లు ఉన్నాయి. కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్, భారత్ తరపున టీ20ల్లో రెండో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు.అభిషేక్ శర్మ కొట్టిన ప్రతి షాట్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండటంతో కివీస్ ఆటగాళ్లు ఆశ్చర్యపోయారు. బంతి బ్యాట్‌కు తగిలితే చాలు నేరుగా బౌండరీ అవతలే పడింది. మ్యాచ్ ముగిసిన తర్వాత న్యూజిలాండ్ ఆటగాళ్లు డెవాన్ కాన్వే, జేకబ్ డఫీ నేరుగా అభిషేక్ దగ్గరకు వెళ్లి అతని బ్యాట్?ను పరీక్షించారు. ఆ బ్యాట్ బరువు ఎంత ఉందిఅది అంత పవర్?ఫుల్ ఎలా ఉంది అని వారు ఆశ్చర్యంగా చూడటం కెమెరాలకు చిక్కింది. అభిషేక్ తన బ్యాట్‌ను వారికి చూపిస్తూ నవ్వుతూ సరదాగా ముచ్చటించాడు. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది.అసలు మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 154 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా (3 వికెట్లు), రవి బిష్ణోయ్, హార్దిక్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేసి కివీస్?ను కట్టడి చేశారు. 155 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు తొలి బంతికే సంజూ శాంసన్ వికెట్ కోల్పోయి షాక్ తగిలినా, అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఆ కష్టాన్ని మర్చిపోయేలా చేశారు.సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 57 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా, భారత్ కేవలం 10 ఓవర్లలోనే 158 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. అంటే ఇంకా సగం ఓవర్లు మిగిలి ఉండగానే టీమిండియా ఘనవిజయం సాధించి 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అభిషేక్ శర్మ చూపించిన ఈ అరాచకానికి కివీస్ బౌలర్లు ఏమీ చేయలేక చేతులెత్తేశారు. ఈ విజయంతో భారత జట్టు తన ఆధిపత్యాన్ని మరోసారి చాటిచెప్పింది.

# టీమ్ రెడీ..క్రికెట్ కిట్లు రెడీ కానీ బోర్డర్ దాటడానికి పీఎం పర్మిషన్ కావాలట




ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కు సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఆదివారం (జనవరి 25) లాహోర్?లో పాక్ జట్టును ప్రకటించిన పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ, జట్టును ఎంపిక చేసినప్పటికీ టోర్నీలో పాల్గొంటామో లేదో ఇప్పుడే చెప్పలేమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో తుది నిర్ణయం పాక్ ప్రభుత్వం, ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.టీ20 ప్రపంచకప్ 2026 కోసం పాకిస్థాన్ తన 15 మంది సభ్యుల జట్టును ప్రకటించినప్పటికీ, టోర్నీలో పాల్గొనడంపై సందిగ్ధత కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్?లో ఆడలేమని బాంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తప్పుకోవడంతో, ఐసీసీ ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్?ను చేర్చింది. ఈ విషయంలో బాంగ్లాదేశ్?కు మద్దతుగా నిలిచిన పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ, ఐసీసీ తీరును తప్పుబట్టారు. "ప్రభుత్వం నుంచి మాకు ఆదేశాలు అందాలి. ప్రభుత్వం వెళ్లొద్దు అంటే మేము వెళ్లము. ఐసీసీ తన ద్వంద్వ నీతిని వీడాలి" అని నక్వీ ఆటగాళ్లతో జరిగిన సమావేశంలో ఘాటుగా వ్యాఖ్యానించారు.ఇక జట్టు విషయానికి వస్తే.. ఈ మెగా టోర్నీకి సల్మాన్ అలీ ఆఘాను కెప్టెన్?గా నియమించారు. మాజీ కెప్టెన్ బాబార్ ఆజమ్ జట్టులోకి తిరిగి రాగా, స్టార్ పేసర్ హారీస్ రవూఫ్?పై వేటు పడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. శ్రీలంకలోని స్పిన్ పరిస్థితులకు అనుగుణంగా జట్టును ఎంపిక చేశామని, అందుకే రవూఫ్ స్థానంలో అదనపు స్పిన్నర్లను తీసుకున్నామని సెలెక్టర్ ఆకిబ్ జావేద్ వివరించారు. మరోవైపు స్టార్ పేసర్లు షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.పాకిస్థాన్ తన గ్రూప్ దశ మ్యాచ్?లన్నీ శ్రీలంకలోని కొలంబోలో ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 15న చిరకాల ప్రత్యర్థి భారత్?తో పాక్ తలపడాల్సి ఉంది. అయితే బాంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ మొండిగా వ్యవహరించిందని, ఒకే దేశం (భారత్) ఆధిపత్యం నడుస్తోందని నక్వీ ఆరోపించారు. ప్రస్తుతానికి జట్టును ప్రకటించినా, ప్రధాని షెహబాజ్ షరీఫ్ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాతే పాక్ జట్టు భవిష్యత్తుపై స్పష్టత రానుంది. ఒకవేళ పాక్ తప్పుకుంటే ప్రపంచకప్ క్రేజ్ భారీగా తగ్గే అవకాశం ఉందిపాకిస్థాన్ టీ20 వరల్డ్ కప్ జట్టు: సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబార్ ఆజమ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహమ్మద్ నఫీ (కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (కీపర్), సైమ్ అయూబ్, షాహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (కీపర్), ఉస్మాన్ తారిక్.

# సంచలన నిర్ణయం టీసీఎల్ చేతికి సోనీ టీవీలు




వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ ప్రపంచంలో ఒక పెద్ద సంచలనంలో సోనీ గ్రూప్ కార్పొరేషన్ తన టీవీ వ్యాపారాన్ని విభజించాలని ప్రణాళికలు ప్రకటించింది. కంపెనీ తన హోమ్ ఎంటంటైన్‌మెంట్ విభాగంలో 51 శాతం వాటాను చైనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ంజూ ఎలక్ట్రానిక్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు విక్రయిస్తోంది. మిగతా 49 శాతం సోనీకి ఉంటుంది. ఈ మైలురాయి ఒప్పందం తర్వాత రెండు కంపెనీలు జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తాయి. ఇది ఏప్రిల్ 2027లో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ఈ చర్య జపనీస్ కంపెనీలు తక్కువ లాభదాయక టెలివిజన్ హార్డ్‌వేర్ విభాగంపై ఆధారపడటంలో మార్పును ప్రతిబింబిస్తుంది. సోనీ ఇప్పుడు తన దృష్టిని సాంప్రదాయ ఎలక్ట్రానిక్స్ నుండి ప్లేస్టేషన్ వంటి అధిక-వృద్ధి, మరింత లాభదాయక విభాగాలకు మారుస్తోంది. భవిష్యత్ టీవీలు 'సోనీ', 'బ్రావియా' బ్రాండింగ్‌ను నిలుపుకుంటాయి. కానీ వాటి ప్రధాన ప్రదర్శన సాంకేతికతను ఇప్పుడు ంజూ అందిస్తుంది.శీతాకాలంలో వేడినీటితో స్నానం చేస్తే ఎముకలు బలహీనపడతాయా?ఈ ఏర్పాటు ప్రపంచ మార్కెట్లో తన బలమైన బ్రాండ్ ఉనికిని కొనసాగించడానికి, టీవీ తయారీకి సంబంధించిన అధిక ఖర్చులు, తక్కువ లాభదాయకత సవాళ్లను తగ్గించడానికి సహాయపడుతుందని సోనీ చెబుతోంది. సోనీ అధ్యక్షుడు, జజూా కిమియో మాకి ప్రకారం, వినియోగదారులకు మరింత మెరుగైన వీక్షణ అనుభవాన్ని అందించడానికి రెండు కంపెనీల నైపుణ్యాన్ని మిళితం చేయడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమన్నారు. ఈ వ్యూహాత్మక ఒప్పందంలో ంజూ ఈ జాయింట్ వెంచర్‌కు నాయకత్వం వహిస్తుంది. 51% మెజారిటీ వాటాను కలిగి ఉంటుంది. స్థిరమైన వృద్ధికి ఈ భాగస్వామ్యాన్ని బలమైన పునాదిగా ంజూ ఛైర్మన్ డు జువాన్ అభివర్ణించారు. ఈ ఒప్పందం సోనీ హార్డ్‌వేర్ ఆధారిత వ్యాపార నమూనా నుండి సాఫ్ట్‌వేర్, సేవల ఆధారిత వ్యాపార నమూనాకు మారడానికి సహాయపడుతుందన్నారు. కొనసాగనున్న బ్రాండ్లుటీసీఎల్, సోనీ కలిసి జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నా.. ఎప్పట్లాగే వాటి బ్రాండ్లు కొనసాగనున్నాయని ప్రకటించాయి. ప్రస్తుతం మార్కెట్‌లో అమ్ముడవుతున్న సోనీ, టీసీఎల్ టెలివిజన్లు అలాగే అమ్మకానికి ఉంటాయి. టీవీ సెగ్మెంట్ నుంచి సోనీ బయటకు వెళ్లిపోవట్లేదు. కానీ నేరుగా ఇకపై ఈ టీవీల వ్యాపారాన్ని సోనీ నిర్వహించదని చెబుతున్నారు. ఈ బాధ్యత టీసీఎల్ చూసుకుంటుంది. అయితే సోనీ బ్రాండ ముఖ్యంగా బ్రావియా టీవీలు, హోమ్ ఆడియో ఉత్పత్తులకు కస్టమర్ కేర్‌అంతా టీసీఎల్ చూసుకోనున్నట్లు తెలుస్తోంది. టెక్నాలజీ, ఇతరత్రా అంశాల్లో సోనీ మద్దతు టీసీఎల్‌కు ఉంటుందని తెలుస్తోంది.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి భారీ శుభవార్త




ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం దేశ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ఈ సారి బడ్జెట్?లో ఏమేమీ ఉంటాయనే దానిపై ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. ట్యాక్స్ మినహాయింపుల్లో సామాన్య, మధ్యతరగతికి ఉపయోగపడేలా ఏం ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది. ఇక పెన్షనర్లకు సంబంధించి ఎలా నిర్ణయాలు ఉంటాయనేది చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు బడ్జెట్?లో కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుందని తెలుస్తోంది. అదేంటంటే.. రిటైర్మెంట్ తర్వాత వచ్చే పెన్షన్ కనీస పరిమితిని పెంచనుందని సమాచారం. బడ్జెట్?లో ఈ ప్రకటన ఉండవచ్చని చెబుతున్నారు. పెన్షన్ పెంపుప్రస్తుతం ఈపీఎఫ్ పరిధిలో ఉన్న ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత నెలనెలా రూ.వెయ్యి వరకు కనీస పెన్షన్ పొందే సౌకర్యం ఉంది. గత 11 సంవత్సరాలుగా ఈ పెన్షన్ చెల్లింపుల్లో ఎలాంటి మార్పులు లేదు. ద్రవ్యోల్బణం, దేశంలోని ఆర్థిక పరిస్థితులను బట్టి ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ఈపీఎఫ్‌వో పెన్షన్ లిమిట్‌ను పెంచాలని ఎప్పటినుంచో ఉద్యోగ సంఘాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో రూ.వెయ్యి కనీస పెన్షన్ ఎందుకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ఉద్యోగి సంఘాలు ఎప్పటినుంచో దీనిని పెంచాలని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. జనవరి 6వ తేదీన కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రితో భారతీయ మజ్దూర్ సంఘ్ సభ్యులు సమావేశమయ్యారు. ఈపీఎఫ్?వో సభ్యులకు రిటైర్మెంట్ తర్వాత వచ్చే కనీస పెన్షన్‌ను పెంచాలని ప్రతిపాదన పెట్టారు. ఇతర ఉద్యోగి సంస్థ కూడా కనీస పెన్షన్‌ను రూ.7 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశాయి.సుప్రీంకోర్టులో కేసుఇప్పటికే ఈపీఎఫ్‌వో సబ్‌స్క్రైబర్లకు కనీస పెన్షన్‌ను 11 ఏళ్లుగా పెంచకపోవడంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. పెన్షన్ పెంపుపై కేంద్రం తన నిర్ణయం తెలిపాలని ఇటీవల సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పెంపుపై బడ్జెట్?లో నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌పై బడ్జెట్‌లో ప్రకటన ఉండొచ్చని చెబుతున్నారు. ఫెసిలిటేషన్ అసిస్టెంట్ల నియామకం ఈపీఎఫ్‌లో అనేక మార్పులు చేస్తున్న కేంద్రం... త్వరలో ఫెసిలిషన్ అసిస్టెంట్లను నియమించేందుకు సిద్ధమవుతోంది. వీళు నాయమాత్రమే రుసుములు తీసుకుని పెన్షన్‌దారులకు సహాయం అందిస్తారు. సీనియర్ సిటిజన్లు పదే పదే కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా వీళ్లు సహాయం అందిస్తారు. ఇలా బడ్జెట్‌లో ఈపీఎవో ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చే పలు ప్రకటనలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి బడ్జెట్‌లో కోట్ల మంది ఈపీఎఫ్ ఖాతాదారులకు ఊరటనిచ్చే ప్రకటనలు ఏవేం ఉంటాయనేది చూడాలి.

# రోజుకు కేవలం రూ.45లతో పొదుపుతో రూ.25 లక్షలు మీ సొంతం!




కష్టపడి సంపాదించిన డబ్బును సరైన చోట పెట్టుబడి పెడితే మంచి రాబడి అందుకోవచ్చు. అంతే కాకుండా మన పెట్టుబడికి ప్రభుత్వ గ్యారెంటీ కూడా ఉంటే ఇంకేం కావాలి. అలాంటి సూపర్ స్కీమ్?గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ా×జ) దేశంలో అత్యంత విశ్వసనీయ సంస్థగా నిలిచింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న అనేక ఎంపికలలో ా×జ జీవన్ ఆనంద్ (ప్లాన్ నం.915) పాలసీ తక్కువ ప్రీమియంతో పొదుపు, రక్షణ ప్రయోజనాన్ని కోరుకునే వారికి బెస్ట్ ఆప్షన్.జీవన్ ఆనంద్ పాలసీ లెక్కలు సామాన్యుల బడ్జెట్?ను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఉదాహరణకు మీరు 35 సంవత్సరాల వయస్సు గలవారైతే రూ.5 లక్షల బీమా మొత్తాన్ని ఎంచుకుంటే, 35 సంవత్సరాల కాలానికి మీ వార్షిక ప్రీమియం సుమారు రూ.16,300 ఉంటుంది. మీరు ఈ మొత్తాన్ని నెలవారీగా లెక్కిస్తే, అది దాదాపు రూ.1,400 అవుతుంది. విషయాలను మరింత సరళీకరించడానికి మీరు రోజుకు రూ.45 నుండి రూ.46 వరకు మాత్రమే ఆదా చేయాలి. ఈ చిన్న మొత్తాన్ని క్రమశిక్షణతో పొదుపు చేయడం వల్ల పరిపక్వత సమయంలో గణనీయమైన మొత్తం లభిస్తుంది. ప్రస్తుత బోనస్ రేట్ల ఆధారంగా, పాలసీ పరిపక్వత సమయంలో మీరు దాదాపు రూ.25 లక్షల మొత్తాన్ని అందుకుంటారు. ఈ పాలసీ అతిపెద్ద లక్షణం ఏమిటంటే దీనిని ఇతర ప్లాన్?ల నుండి ప్రత్యేకంగా ఉంచుతుంది. సాధారణంగా బీమా పాలసీలు వ్యవధి ముగిసిన తర్వాత చెల్లింపు అందిన తర్వాత గడువు ముగిసిపోతాయి. అయితే జీవన్ ఆనంద్ విషయంలో అలా కాదు. రూ.25 లక్షల మెచ్యూరిటీ మొత్తాన్ని చేరుకున్న తర్వాత కూడా మీ బీమా కవర్ గడువు ముగియదు. పాలసీదారు జీవితాంతం రూ.5 లక్షల రిస్క్ కవర్ కొనసాగుతుంది. అంటే మెచ్యూరిటీ మొత్తాన్ని అందుకున్న సంవత్సరాల తర్వాత, పాలసీదారుడు మరణిస్తే వారి కుటుంబానికి లేదా నామినీకి రూ.5 లక్షల ప్రత్యేక మొత్తాన్ని ఇస్తారు. ఈ పాలసీ రాబడి, రక్షణను అందించడమే కాకుండా పన్ను ప్రణాళికలో కూడా మీకు సహాయపడుతుంది. మీరు చెల్లించే ప్రీమియంలు సెక్షన్ 80జ కింద ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది.

## నీల్-ఎన్టీఆర్ కాంబినేషన్ డ్రాగన్

# తుదిదశకు షూటింగ్ జూన్ 25న విడుదల చేసేలా ప్లాన్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్-ఇండియన్ సినిమా పై తాజాగా క్రేజీ అప్‌డేట్ బయటికి వచ్చింది. వర్కింగ్ టైటిల్: డ్రాగన్ పేరుతో ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో దూసుకుపోతోంది. తాజాగా ఈ సినిమా ప్రస్తుత షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ఎక్కువగా నైట్ ఎఫెక్ట్‌తో నైట్ షూటింగ్ నిర్వహించారని టాక్. తదుపరి షెడ్యూల్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ అంటేనే భారీ యాక్షన్, డార్క్ టోన్, పవర్‌ఫుల్ ఎలివేషన్లు గుర్తుకు వస్తాయి. అదే ఫార్ములాను ఈసారి ఎన్టీఆర్ స్థాయికి మించి చూపించేందుకు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా ప్యూర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో యాక్షన్ సీక్వెన్సులు అత్యంత ఇంటెన్స్‌గా ఉండబోతున్నాయట. ఎన్టీఆర్ కెరీర్‌లోనే బెస్ట్ యాక్షన్ రోల్స్‌లో ఇది ఒకటిగా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన అన్ని సినిమాల్లోకెల్లా ఇదే బెస్ట్ మూవీ అవుతుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌసెస్‌గా గుర్తింపు పొందిన మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో, పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రవి బస్రూర్ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఇందులో కథానాయికగా రుక్మిణి వసంత్, కీలక పాత్రలో అనిల్ కపూర్ కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని భాషల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది. జూన్ 25 సినిమాని విడుదల చేసే ప్లాన్ చేస్తున్నారు.

--------

# ఇరుముడితో రవితేజ కొత్త మూవీ

మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.






## సెలెక్టెడ్‌గానే ఐటమ్ సాంగ్స్ చేస్తా: రష్మిక

ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు 'హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు' అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం.

## 30న వస్తున్న విజయ్ సేతుపతి గాంధీ టాక్స్

టాకీ యుగం ప్రారంభమైన తర్వాత వచ్చిన అతి తక్కువ ప్రయోగాత్మక చిత్రాల్లో 'పుష్పక విమానం' ఒకటి. ఆ కోవలో మళ్లీ ఇన్నేళ్ల తర్వాత మూవీ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది 'గాంధీ టాక్స్'. విజయ్ సేతుపతి, అదితీరావ్ హైదరీ, అరవింద్ స్వామి ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమిది. కిశోర్ పాండురంగ్ బేలేకర్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై ప్రశంసలు అందుకుందీ సినిమా. ఈ నెల 30న థియేటర్లలో విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.




## మురళీమోహన్, రాజేంద్రప్రసాద్

# నివాసాలకు స్వయంగా వెళ్లి సన్మానించిన చిరంజీవి



ప్రముఖ సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లు పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల్లో ఒకే ఏడాది ఇద్దరు తెలుగు సినీ నటులకు పద్మశ్రీలు రావడం పట్ల సర్వత్ర సంతోషం వ్యక్తమవుతోంది. ఈ గౌరవం తెలుగు సినీ పరిశ్రమకు, సాంస్కృతిక రంగానికి గర్వకారణంగా నిలిచింది. ఈ ఆనందాన్ని మెగాస్టార్ చిరంజీవి మరింత ప్రత్యేకంగా మార్చారు. ఆయన స్వయంగా మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్ నివాసాలకు వెళ్లి వారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దశాబ్దాల పాటు కలిసి ప్రయాణించిన అనుబంధం, పరస్పర గౌరవం ఈ సందర్భంలో ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ఇది నిజంగా ఒక ఆనందకరమైన రోజు అని అన్నారు. "పద్మ పురస్కారాలకు ఎంపికైన వారందరికీ హృదయపూర్వక అభినందనలు... ఇది మన తెలుగు సినిమాకు గర్వకారణం" అని ఆయన పోస్ట్ చేశారు.



# ఒక వ్యక్తితో డేటింగ్ లో ఉన్నా: హీరోయిన్ ఈషా రెబ్బా

టాలీవుడ్ హీరోయిన్ ఈషా రెబ్బా, దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్ మధ్య ప్రేమ, పెళ్లి రూమర్స్ గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. వీరిద్దరు డేటింగ్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని సోషల్ మీడియాలో, మీడియా వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గత దీపావళి పండుగా సందర్భంగా వీరు ఫ్రెండ్స్‌తో కలిసి సెలబ్రేట్ చేసుకున్న ఫొటోలు వైరల్ కావడంతో ఈ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో, ఈషా తనపై వస్తున్న వార్తలపై స్పందించింది.

ఈషా హీరోయిన్‌గా, తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన కొత్త చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఈ నెల 30న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ప్రమోషన్స్ సందర్భంగా ఈషా మాట్లాడుతూ, ఈ రూమర్స్ పై స్పందించింది. "జరుగుతున్న ప్రచారం నిజం కాదు" అని ఆమె స్పష్టం చేసింది. తన తండ్రి కూడా ఈ వార్తలు చూసి "పెళ్లెప్పుడు?" అని అడిగారని చెప్పింది.

అయితే, తాను ఒక వ్యక్తితో డేటింగ్ లో ఉన్నానని తెలిపింది. కానీ, అది ఇంకా ప్రారంభ దశలోనే ఉందని చెప్పింది. అయితే, ఆ వ్యక్తి తరుణ్ భాస్కరా? కాదా? అన్నది మాత్రం స్పష్టం చేయలేదు.

## బాలీవుడ్ తన ఆత్మను కోల్పోయింది

### : ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు



దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు అన్ని భాషల్లో విభిన్నమైన పాత్రలతో తనదైన ముద్ర వేసుకున్న నటుడు ప్రకాశ్ రాజ్. కేవలం నటుడిగానే కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై తన అభిప్రాయాలను నిస్సంకోచంగా వెల్లడించే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తాజాగా హిందీ చిత్ర పరిశ్రమపై (బాలీవుడ్) ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీస్తున్నాయి. కేరళలోని కోజికోడ్‌లో నిర్వహించిన కేరళ లిటరేచర్ ఫెస్టివల్లో పాల్గొన్న ప్రకాశ్ రాజ్... బాలీవుడ్ ప్రస్తుతం తన అసలైన మూలాలను కోల్పోయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పైకి చూడటానికి హిందీ సినిమాలు చాలా రంగులమయంగా, భారీ సెట్లు, గ్లామర్‌తో కనిపిస్తున్నాయని, కానీ లోపల మాత్రం వాటికి ఆత్మ లేదని ఆయన అభిప్రాయపడ్డారు. బాలీవుడ్ సినిమాలను ఆయన మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలోని ప్లాస్టిక్ విగ్రహాలతో పోల్చడం విశేషం. చూడటానికి ఆకర్షణీయంగా ఉన్నా, వాటిలో జీవం ఉండదని చెప్పారు. మల్టీప్లెక్స్ సంస్కృతి పెరిగిన తర్వాత హిందీ సినిమా పరిశ్రమ కథలు, భావోద్వేగాలను పక్కన పెట్టి కేవలం లగ్జరీ లుక్స్, భారీ బడ్జెట్లు, మార్కెటింగ్, డబ్బు చుట్టూనే తిరుగుతోందని ఆయన విమర్శించారు. అదే సమయంలో దక్షిణాది సినిమా పరిశ్రమను ప్రకాశ్ రాజ్ ప్రశంసలతో ముంచెత్తారు. ముఖ్యంగా తమిళ, మలయాళ సినిమాలు మట్టి వాసన కలిగిన కథలను, సామాన్యుల జీవితాలను, అట్టడుగు వర్గాల సమస్యలను ఎంతో సహజంగా తెరపై చూపిస్తున్నాయని కొనియాడారు. దళితుల వేదన, సామాజిక అసమానతలు వంటి అంశాలను నిజాయతీగా చెప్పే ప్రయత్నం అక్కడి దర్శకులు చేస్తున్నారని చెప్పారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613